## సీఎం రేవంత్‌కు బుద్ధి ప్రసాదించాలి



గద్వాలలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు

గద్వాల, జనవరి 30 : సీఎం రేవంత్‌రెడ్డికి బుద్ధి ప్రసాదించాలని గురువారం జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కురువ విజయ్‌కుమార్, గద్వాల నియోజకవర్గ నాయకుడు బాసు హన్మమంతు నాయుడు కార్యకర్తలతో కలిసి గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో 420 హామీలిచ్చి అధికారంలోకి వచ్చి నేటికి 420 రోజులు పూర్తవుతున్నా ఏ ఒక్కటీ అమలు చేయలేక ప్రజలను మోసగించిందన్నారు. అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎంకు కళ్లు తెరిపించి బుద్ధి ప్రసాదించాలన్నారు. వంద రోజుల్లో హామీలను అమలు చేస్తామని చెప్పి 420 రోజులైనా పట్టించుకోక పోవడం సిగ్గుచేటన్నారు. బీఆర్ఎస్ హయాంలో 6,47,479 రేషన్ కార్డులు మంజూరు చేశామని, రైతు భరోసా రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12వేలు ఇస్తామని కొర్రీలు పెడుతూ లబ్ధిదారులే లేకుండా లిస్టులు తయారు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ అంటేనే బోగస్ అనేది ప్రజలకు తెలుసని, మార్పు కోసమని నెత్తిపై కుంపటి పెట్టుకున్నట్లు అర్థమైందన్నారు. 100మందికి పైగా ఆటోడ్రైవర్లు ఆత్మ హత్యలు చేసుకున్నారని, ఎన్నో కుటుంబాలు ఉపాధి లేక వీధిన పడ్డాయన్నారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోనేశ్, శ్రీరాం, ప్రతాప్‌రెడ్డి, బీచుపల్లి యాదవ్, భీమన్న, దానం, రాము, రవి, మాజ్, రేలంగి, నరసింహ, రాజుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలి



బాధితులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

- అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ చౌరస్తా, జనవరి 30 : నియోజకవర్గంలోని ప్రతి గ్రామం అభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. గురువారం పలు గ్రామాల బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఏ కష్టమొచ్చినా వారి వెన్నంటే ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతిపథకాన్ని ప్రజలకు అందేలా చూస్తానన్నారు. అనంతరం మానవపాడు మండలంలోని అమరవాయికి చెందిన నర్సన్‌గౌడ్‌కు రూ.13.500, రాజోలికి చెందిన నాగేశ్‌కు రూ.12వేలు అందజేశారు. అలాగే వడ్డేపల్లి, రాజోలి మండలానికి 10 మంది బాధితులకు రూ.1,79,500 చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నేతాజీ, రవి, రఘురెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, రంగారెడ్డి, అశోక్‌రెడ్డి, ఉమేశ్‌గౌడ్, రాముడు, పంపాపాటిల్ తదితరులు పాల్గొన్నారు.

***జోగులాంబ బ్రహ్మోత్సవాలు..***

అలంపూర్, జనవరి 30 : జోగులాంబ బ్రహ్మోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మంగళ వాయిద్యాలతో అర్చకులు, ఈవో పురేందర్‌కుమార్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ధ్వజారోహణ కార్యక్రమానికి ఎమ్మెల్యే విజయుడు హాజరై పూజలు చేశారు.

## అహింసే మహాత్ముడి సిద్ధాంతం

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, జనవరి 30 : దేశ స్వాతంత్రం కోసం శాంతి యుతంగా సత్యాగ్రహాలు, పోరాటాలు చేసిన మహోన్నతుడు గాంధీ అని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, రెవెన్యూ కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాపూజీ కుష్టువ్యాధిగ్రస్తులపై ఎంతో ప్రేమ, ఆప్యాయత చూపేవారని తెలిపారు. మహాత్మాగాంధీ కన్న కలలు, ఆయన చూపిన అహింసా, సత్యాగ్రహం నేటికీ ఆదర్శనీయమన్నారు. అనంతరం కుష్టువ్యాధి రహిత భారతదేశ నిర్మాణంలో అందరితో కలిసి కృషి చేస్తామని అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసులు ఉన్నారు.

***నివాళులర్పించిన ఎస్పీ ..***

వనపర్తి టౌన్, జనవరి 30 : మహాత్మాగాంధీ వర్ధంతిని పోలీస్ కార్యాలయంలో నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి ఎస్పీ రావుల గిరిధర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఎస్పీ ఉమా మహేశ్వర రావు, ఏవో సునందన, సీఐలు, ఎస్సైలు శ్రీనివాస్, అప్పలనాయుడు, శివకుమార్, అతిఖ్, ఇంతియాజ్, రాజవర్ధన్‌తోపాటు తదితరులు ఉన్నారు.



బాపూజీకి నివాళులర్పిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సుభి



గాంధీకి నివాళులర్పిస్తున్న ఎస్పీ రావుల గిరిధర్

## తాగునీటి సమస్యలు రానీయొద్దు

వనపర్తి టౌన్, జనవరి 30 : గ్రామాల్లో తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. గురువారం సమావేశ మందిరంలో తాగునీటి అంశంపై మిషన్ భగీరథ ఈఈ, జిల్లా పంచాయతీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి కొరత లేదని, నీటిని సరఫరా చేయడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఫిబ్రవరి 1 నుంచి 10వ తేదీ వరకు పది రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని, స్థానికంగా ఉన్న బోర్లు, మోటర్ల రిపేర్లు చేయించడం, లీకేజీలు లేకుండా చూసుకోవాలన్నారు.

### బాధితులకు పరామర్శ

గోపాల్‌పేట, జనవరి 30 : మండల కేంద్రానికి చెందిన కృష్ణయ్య(60), షాలిబి అనారోగ్యంతో మృతి చెందగా, గురువారం బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. బీఆర్ఎస్ మహిళా కమిటీ మండల ఉపాధ్యక్షురాలు స్వప్న బాధిత కుటుంబాలకు రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో నాయకులు భాస్కర్, రాజు, చిన్నయ్య, నాగన్న, మన్యం, లక్ష్మయ్య, రమేశ్ తదితరులు ఉన్నారు.

### క్యాలెండర్ ఆవిష్కరించిన రావుల

పెబ్బేరు, జనవరి 30 : మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. రావుల చంద్రశేఖర్‌రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సేన క్యాలెండర్‌ను రూపొందించగా, నాయకులు కిశోర్‌కుమార్ రెడ్డి, వడ్డె రమేశ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో తిరుమల్, కరుణశ్రీ, దిలీప్‌రెడ్డి, రాములు, కర్రెస్వామి పాల్గొన్నారు.

### చిట్టెం జన్మదిన వేడుకలు

ఆత్మకూరు, జనవరి 30 : మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు పట్టణంలోని స్థానిక ఆర్అండ్‌బీ అతిథిగృహంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవికుమార్ యాదవ్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని సర్కారు దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్, మాజీ ఎంపీపీలు శ్రీనివాసులు, శ్రీధర్ గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ కోటేశ్వర్, పీఏసీసీఎస్ అధ్యక్షుడు లక్ష్మీకాంత్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



గోపాల్‌పేటలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



అమరచింతలో వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నేతలు



ఆత్మకూరు : వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

# కాంగ్రెస్ అంటేనే బోగస్

- ప్రజాపాలన వదిలేసి స్వలాభపాలన
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్

వనపర్తి టౌన్, జనవరి 30 : కాంగ్రెస్ అంటేనే బోగస్ అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ అన్నారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్‌లో బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వ 420 హామీలు అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో అన్ని హామీలు అమలు చేస్తామని చెప్పి విస్మరించారని మండిపడ్డారు. సంక్షేమాన్ని పక్కన పెట్టి స్వలాభమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. చార్ సౌ బీస్ (420) పేరుతో గాంధీజీ విగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం జ్ఞానోదయం కలిగించి ప్రజా సంక్షేమం కోసం కృషి చేసేలా హితబోధ చేయాలని వినతిపత్రం అందజేసి వేడుకున్నారు. కార్యక్రమంలో మీడియా కన్వీనర్ అశోక్, మాజీ చైర్మన్ లక్ష్మయ్య, జాత్రునాయక్, పరంజ్యోతి, కృష్ణ, నాగన్న, రవి, తిరుమల్, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, రహీం, రమేశ్, గులాం ఖాదర్, రమేశ్, ఇమ్రాన్, నీలస్వామి, మురళి, దానియేలు, కేశవులు, రాము, మాదవ్, వజ్రాల రమేశ్, తోట శ్రీను తదితరులు ఉన్నారు.



వనపర్తిలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

***మహాత్ముడికి వినతి..***

గోపాల్‌పేట, జనవరి 30 : కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బాల్‌రాజ్ ఆధ్వర్యంలో గురువారం గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు తిరుపతి యాదవ్, గ్రామ అధ్యక్షుడు మన్యం నాయక్, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, కోఆప్షన్ సభ్యులు మతీన్, నాయకులు కాశీనాథ్, సత్యనారాయణ, అమ్రూనాయక్, శ్రీనివాసులు, గోపాల్, స్వామి, వేటూరి, రవి, రాజు, నరేశ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని బుద్దారంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ హర్యానాయక్, మాజీ సర్పంచ్ వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ శేఖర్‌గౌడ్, నాయకులు కృష్ణారావు, ఓంకార్, రవి, శ్రావణ్, రాజు, కృష్ణయ్య, శేఖర్, లచ్చగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

***అమరచింతలో..***

అమరచింత, జనవరి 30 : కాంగ్రెస్ 420 హామీలిచ్చి అధికారం చేపట్టి 420 రోజులు గడిచినా హామీలు అమలు చేయడంలో విఫలమయ్యారని గురువారం మండల కేంద్రంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ మంగమ్మతో, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

***ఆత్మకూరులో..***

ఆత్మకూరు, జనవరి 30 : కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్లు తెరిపించాలని బీఆర్ఎస్ నాయకులు గాంధీ విగ్రహానికి గురువారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవికుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్, మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

***పెబ్బేరులో..***

పెబ్బేరు, జనవరి 30 : కాంగ్రెస్ 420 హామీలను విస్మరించడాన్ని నిరసిస్తూ గురువారం పెబ్బేరులో బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు దిలీప్‌రెడ్డి, రాములు, కర్రెస్వామి, మధు, గోవిందు నాయుడు, గిరి, మాధవరెడ్డి, ఎల్లారెడ్డి, రమేశ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

***కొత్తకోటలో..***

కొత్తకోట, జనవరి 30 : పట్టణంలోని చౌరస్తాలో గురువారం బీఆర్ఎస్ నాయకులు గాంధీ వర్ధంతి నిర్వహించారు. గాంధీ విగ్రహానికి మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జిల్లా మాజీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, మాజీ సీడీసీ చైర్మన్ చెన్న కేశవరెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ప్రశాంత్, బాబురెడ్డి, శ్రీనివాసులు, రాములు, సాజిద్ అలీ, నెహ్రూ, అయ్యన్న, కటిక శ్రీను, శ్రీను, భాస్కర్, వెంకటేశ్, వెంకటయ్య గౌడ్, రాజు, గోవర్ధన్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

***పెద్దమందడిలో..***

పెద్దమందడి, జనవరి 30 : కాంగ్రెస్ మోసపూరిత మాటలతో 420 హామీలిచ్చి విస్మరించిందని గాంధీజీ విగ్రహానికి గురువారం బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రఘుపతి రెడ్డి బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



పెబ్బేరులో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు



కొత్తకోటలో వినతిపత్రం అందజేస్తున్న గులాబీ పార్టీ నేతలు



పెద్దమందడిలో వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నేతలు

## గాంధీ ఆశయాలను సాధిద్దాం

- ఎమ్మెల్యేలు కృష్ణమోహన్‌రెడ్డి, వాకిటి శ్రీహరి

గద్వాల, జనవరి 30 : గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సూచించారు. గురువారం గాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని చింతలపేటలో మహాత్ముడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో గద్వాల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 31మంది లబ్ధిదారులకు రూ.9లక్షల 82వేల విలువ చేసే చెక్కులను బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే అందజేశారు. కేటీదొడ్డి మండలం రంగాపురానికి చెందిన రైతు లక్ష్మన్న అనారోగ్యంతో మృతిచెందగా, ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.5లక్షల రైతుబీమా చెక్కును లక్ష్మన్న భార్య అంజనమ్మకు అందజేశారు. ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'లక్షడప్పులు వెయ్యి గొంతులు' సన్నాహక సమావేశానికి హాజరయ్యే వారికి ఎమ్మెల్యే డప్పులు అందజేశారు.

***అంబేద్కర్ విగ్రహావిష్కరణ..***

ధరూరు, జనవరి 30 : మండలంలోని పెద్దపాడులో గురువారం అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆవిష్కరించారు.



అమరచింతలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



గద్వాలలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బండ్ల

***మహాత్ముడిని ఆదర్శంగా తీసుకోవాలి ..***

అమరచింత, జనవరి 30 ; అంగ్లేయులతో శాంతయుతంగా పోరాడిన మహాత్మాగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం పాతబస్టాండ్ ఆవరణలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

***స్టడీ మెటీరియల్ పంపిణీ..***

ఆత్మకూరు, జనవరి 30 : పట్టణంలోని సాయితిరుమల కళ్యాణమండపంలో డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్‌ను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు.

# కుష్టు నిర్మూలనకు కృషి చేయాలి

- గద్వాల కలెక్టర్ సంతోష్



గద్వాలలో అధికారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ సంతోష్

గద్వాల, జనవరి 30 : మహాత్మాగాంధీ ఆశయం మేరకు కుష్టువ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సంతోష్ అన్నారు. మహాత్మాగాంధీ వర్ధంతి, అమర వీరుల స్మారక దినోత్సవం సందర్భంగా గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గాంధీ ఆశయాల మేరకు కుష్టు బాధితులను వివక్ష లేకుండా ప్రేమతో సేవ చేయాలని, వ్యాధిపై అపోహలను తొలగించి అవగాహన పెంచాలన్నారు. వ్యాధి కారణంగా అంగవైకల్యం ఏర్పడిన వ్యక్తులుంటే శ్రద్ధ వహించి సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య సంస్థలో పూర్తి చికిత్స తీసుకునేలా సూచనలు అందించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, వైద్యాధికారి సిద్ధప్ప, ఏవో వీరభద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

***నిర్మూలనకు పాటుపడదాం***

గద్వాల టౌన్, జనవరి 30 : కుష్టువ్యాధి నిర్మూలనకు ప్రతిఒక్కరూ పాటుపడాలని ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో డాక్టర్ సిద్దప్ప పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహించారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధి అనుమానితులను గుర్తించి వెంటనే పరీక్షలు నిర్వహించాలని సూచించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డీపీఎంవో నందీశ్వర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

***మల్దకల్‌లో ర్యాలీ..***

మల్దకల్, జనవరి 30 : ప్రపంచ కుష్టువ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలోని అమరవాయిలో ఏఎన్ఎం గౌసియా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. గాంధీచౌక్ వద్ద ప్రతిజ్ఞ చేశారు.

***గోపాల్‌పేటలో..***

గోపాల్‌పేట, జనవరి 30 : మండలంలో ఫిబ్రవరి 13వ తేదీ వరకు కుష్టువ్యాధి నిర్మూలనపై ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల వైద్యాధికారి కృష్ణకుమారి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్య సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ చాంద్‌పాషా, సీహెచ్‌వో సిద్దగౌడ్, డీపీఎంవో సంజీవరెడ్డి, సూపర్‌వైజర్ సుచిత్ర పాల్గొన్నారు.

***మహాత్ముడికి ఘన నివాళులు..***

మదనాపురం/రేవల్లి/ఖిల్లాఘనపురం, జనవరి 30 : మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మదనాపురం, రేవల్లి, ఖిల్లాఘనపురంలో గాంధీ విగ్రహాలు, చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

***ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నివాళి..***

వనపర్తి టౌన్, జనవరి 30 : మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, వర్తక, ఆర్యవైశ్య సంఘం, సీపీఐ, సీపీఎం నాయకులు వేర్వేరుగా నివాళులర్పించారు.

***విద్యార్థులతో ర్యాలీ..***

పాన్‌గల్, జనవరి 30 : జాతీయ కుష్టువ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలో మండల వైద్యాధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు, గ్రామస్తులతో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు.

***కుష్టుపై అవగాహన***

వడ్డేపల్లి, జనవరి 30 : మండలంలోని రామాపురం గ్రామంలో గురువారం కుష్టువ్యాధిపై గ్రామస్తులకు ఏఎన్ఎం సుజాత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కిట్టు, బన్నుల దౌలత్, అమినాబీ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ బోర్డు ఆకస్మిక నిర్ణయాలతో ఇబ్బందులు

వనపర్తి టౌన్, జనవరి 30 : తెలంగాణ ఇంటర్ బోర్డు ఆకస్మిక నిర్ణయాలతో ఇంటర్ కళాశాలల యాజమాన్యాలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య సంఘాల నేతలు అన్నారు. గురువారం జిల్లా ఇంటర్ విద్యాధికారి అంజయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో ప్రతి రూమ్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఇంటర్ బోర్డు ఆదేశాలు జారీ చేయడం ఆర్థిక భారం అవుతుందని ప్రైవేట్ జూనియర్ కళాశాలల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వినోద్‌కుమార్ అన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న యాజమాన్య సభ్యులు

## దొంగతనం కేసు ఛేదించిన పోలీసులు

గద్వాల అర్బన్, జనవరి 30 : దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులను పట్టుకున్నట్లు ఎస్పీ తోట శ్రీనివాసరావు తెలిపారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మానవపాడు మండలం మద్దూరుకు చెందిన బాలా సాహెబ్ ఈనెల 21వ తేదీన శాంతినగర్‌లోని ఓ బ్యాంక్‌లో బంగారు వస్తువులను విడిపించుకునేందుకు రూ.లక్ష నగదుతో వెళ్లగా, అధికారులు టెక్నికల్ సమస్య ఉందని చెప్పారు. దీంతో చేసేది లేక బాలా సాహెబ్ తిరిగి ఇంటికెళ్దామని బ్యాంక్ ఎదుట ఓ షాపు ఎదుట బైక్‌పై ఉండగా ఓ వ్యక్తి అడ్రస్ పేరుతో మరిపించగా, మరో వ్యక్తి వచ్చి రూ.లక్ష డబ్బులున్న కవర్‌ను దొంగిలించి బైక్‌పై పరారయ్యారన్నారు. శాంతినగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, సీసీ కెమెరాల సాయంతో నిందితులను గుర్తించి గురువారం మద్దూరు స్టేజీ సమీపంలో శివకుమార్, మరో మైనర్ బాలుడిని అదుపులోకి తీసుకున్నారు. వీరు ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాకు చెందిన వారు కాగా, దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. రూ.లక్ష నగదుతో పాటు బైక్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. కార్యక్రమంలో సీఐ నాగేశ్వర్‌రెడ్డి, శాంతినగర్ ఎస్సై సంతోష్ కుమార్ తదితరులు ఉన్నారు.

***గుర్తింపు లేని వాహనాల వేలం***

గద్వాల అర్బన్, జనవరి 30 : పోలీసుల తనిఖీలు, వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను గురువారం జిల్లా కేంద్రంలోని సాయుధ దళ కార్యాలయం ఆవరణలో వేలం నిర్వహించినట్లు ఎస్పీ తోట శ్రీనివాసరావు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన బిడ్డర్ జహీర్ అత్యధికంగా రూ.3,46,000 వేలం పాడి దక్కించుకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ మొగిలయ్య, సీఐలు శ్రీను, నాగేశ్వర్ రెడ్డి ఉన్నారు.

### బాధితులకు భరోసానివ్వాలి

వనపర్తి టౌన్, జనవరి 30 : క్రమశిక్షణ, నిజాయితీతో, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ స్టేషన్‌కు వచ్చిన బాధితులకు భరోసానివ్వాలని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. గురువారం ఏఎస్సై, హెడ్ కానిస్టేబుళ్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధతో పోలీస్ స్టేషన్‌కు వచ్చేవారికి మేమున్నామనే భరోసాను కల్పించాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నీతి, నిజాయితీతో విధులు నిర్వహించి ప్రజలను ఆదరించాలన్నారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఎస్సై శివకుమార్, ఎస్సైలు అప్పలనాయుడు, శ్రీనివాస్, శివకుమార్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

***పారదర్శకంగా ముగిసిన వేలం...***

జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం పాత వస్తువుల వేలం పారదర్శకంగా నిర్వహించినట్లు డీఎస్పీ ఉమా మహేశ్వరరావు, ఏవో సునందన తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం పాత వస్తువులు జనరేటర్లు, కంప్యూటర్లు, ఇనుప బెంచీలు, ర్యాక్‌లు, మంచాలు, కుర్చీలు, పాత టెంట్లు, టేబుల్స్‌కు వేలం నిర్వహించారు. ఈ వేలంలో 35 మంది టెండరుదారులు పాల్గొనగా రూ.లక్షా 33వేల ఆదాయం సమకూరినట్లు తెలిపారు.